

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

November 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 60 | పేజీలు : 4


## ఏయూతో లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్ ఒప్పందం




ఏయూ న్యూస్, నవంబర్ :ఆంధ్ర విశ్వవిద్యాల యంతో లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్ అవగాహన ఒప్పందం చేసు కుంది. గురువారం ఏయూ పాలక మండలి సమావేశ మంది రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి. వి.జి.డి.ప్రసాదరెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్ ఎడ్యుకేషన్ ఇనీషియే టివ్స్ హెడ్ ఆచార్య ఎస్. గణేషన్ సంతకాలు చేశారు. అవగా హన ఒప్పందంలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో లాజి స్టిక్స్ స్కిల్ కౌన్సిల్ సౌజన్యంతో బి.బి.ఎ లాజిస్టిక్స్, మేరిటైమ్ లాజిస్టిక్స్ కోర్సులను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో లాజి స్టిక్స్ స్కిల్ కౌన్సిల్ అకడమిక్ లింకేజ్ హెడ్ ఆచార్య గాయత్రి హరీష్, తదితరులు పాల్గొన్నారు.




## ఏయూతో భారతీయ విద్యా కేంద్రం ఎంఓయూ

ఏయూ న్యూస్, నవంబర్: ఆంధ్రవిశ్వ సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమో విద్యాలయంతో భారతీయ విద్యా కేంద్రం(బీవీకే) సిహన్, బీవీకే కార్యదర్శి ఎ.వి. రెడ్డి నాయుడు అవగాహన ఒప్పందం చేసుకుంది. శుక్రవారం సంతకాలు చేశారు. వీసీ మాట్లాడుతూ యోగ ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో విద్యను అందరకీ చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్రమశిక్షణకు, ప్రాధా న్యత ఇచ్చే బీవీకే సంస్థలు ముందుకు వచ్చి యోగా డిప్లమో కోర్సు నిర్వహణకు ఎం. ఒ.యు తీసుకోవడం ముదావహమన్నారు. కార్యక్రమంలో బీవీకే చైర్మన్ పి.ఎస్. అవ న్న దాని, కరస్పాండెంట్ డాక్టర్ పి. త్రినాధరావు, ఎగ్జిక్యూటివ్ అధికారి వి.కృష్ణమోహన్, ఏయూ యోగా కేంద్రం గౌరవ సంచాల కులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు. భానుకు మార్, విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు, బి.జె.ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఏయూకు పూర్వ విద్యార్థుల అపూర్వ కానుక

### రూ.4 కోట్లతో నూతన భవనం

ఏయూ న్యూస్, నవంబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీ రింగ్ కళాశాలకి పూర్వ విద్యార్థులు అపురూపమైన కానుకను అందించను న్నారు. రూ.4 కోట్ల వ్యయంతో నూతనంగా వసతి గృహ భవన సముదా యాన్ని నిర్మించనున్నారు. దీనికి సంబంధించి ఆదివారం ఉదయం వీసీ ఆచార్య పి.వి.జి.డిప్రసాదరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయూకు విలువైన సంపదగా పూర్వ విద్యార్థులు నిలుస్తున్నారన్నారు. నేటి తరానికి ఉపయుక్తంగా నూతన వసతి భవనాన్ని నిర్మించి ఇవ్వాలనే ఆలోచన, ఆచరణ అభినందనీయమ న్నారు. ఐదు అంతస్తుల్లో వసతి భవనం నిర్మించాలని ఆయన సూచిం చారు. భవనానికి అవసరమైన లిఫ్ట్, అగ్నిమాపక పరికరాలను వర్సిటీ పరంగా తాము అందిస్తామన్నారు. ఐదో అంతస్థును ఏయూ ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు రామ్ గోపాల్ రూ. కోటి వ్యయంతో నిర్మిస్తారన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య. – వి. కృష్ణమోహన్, ప్రిన్సిపల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ కళా శాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎస్. రామ్ గోపాల్, పూర్వ అధ్య క్షులు వి. ఆర్. రావు, కనస్ట్రక్షన్ విభాగం చైర్మన్ బ్రాహ్మణయ్య, సమన్వయ కర్త ఎం.వి.రావు, నారాయణరాజు, ఆచార్య పి. మల్లికార్జునరావు, మాజీ.. వీసీ బీల సత్యనారాయణ, డాక్టర్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌కు అవార్డు



ఏయూ న్యూస్, నవంబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, వెల్ఫేర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్కు ప్రతిష్టాత్మకమైన భీష్మాచార్య అవార్డు లభిం చింది. భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ సంస్థ ఈ అవార్డును స్టీఫెనక్కు అందించింది. విద్య, పరిశోధన రంగాలకు అందిస్తున్న సేవ లను గుర్తిస్తూ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా స్టీఫెన్ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యులు టి.శోభశ్రీ, క్రిష్ణమంజరి పవార్ తది తరులు అభినందించారు.

## డిజైన్ చైర్ ప్రొఫెసరగా పీఆర్‌బీ రావు

ఏయూ న్యూస్ ,నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్కిటెక్చర్ విభాగం డిజైన్ చెయిర్ ప్రొఫెసర్గా ప్రముఖ ఆర్కిటెక్ట్ పీఆర్బీ రావు నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ' నుంచి ఉత్తర్వులను బుధవారం స్వీకరిం చారు. రెండున్నర దశాబ్దాలకు పైగా అర్కిటెక్ట్ గా అపార అనుభవం కలిగిన పీఆర్బీ రావు తక్కువ ఖర్చుతో నిర్మా ణాలు, పర్యావరణ మార్పులకు అనుగుణంగా డిజైన్ చేయ డం, అర్బన్ ట్రాఫిక్కు అనుగుణంగా డిజైనింగ్, ట్రాఫిక్ కూడళ్లను అభివృద్ధి చేయడం వంటి విభిన్న అంశాలపై పనిచేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులను వర్తమాన సమాజానికి అనుగుణంగా తీర్చిదిద్దుతూ, అంతర్జాతీయ ప్రమాణాలతో డిజైనింగ్ చేసే నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.



## వీసీకి దీపావళి సుభాకాంక్షలు



ఏయూ న్యూస్, నవంబరు: ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి పలువురు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం శాషన సభ్యులు గుడివాడ అమర్నాధ్, ఐఐఎం విశాఖపట్నం సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్, వీసీని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరిరువురు వీసీ ప్రసాద్‌రెడ్డితో విద్యా సంబంధమైన అంశాలపై కొద్ది సేపు చర్చించారు.



# దేశంలో మీడియా రంగం విస్తరింస్తోంది




ఏయూ న్యూస్, నవంబర్ : భారతీయ మీడియా రంగం విస్తరిస్తోందని ఏయూ జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్.మూర్తి అన్నారు. ఏయూ హెస్ఆర్డీసీ కేం ద్రంలో కామర్స్ మేనేజ్మెంట్ విభాగం ఆచార్యు లకు నిర్వహిస్తున్న పునశ్చరణ తరగతుల్లో 'భార తీయ మీడియా - వ్యాపారం - నిర్వహణ' అంశం పై మంగళవారం ఉదయం ఆయన ప్రసంగించారు. పాశ్చాత్య దేశాల్లో ప్రింట్ మీడియాకు ఆదరణ తగ్గి పోతున్నప్పటికీ భారత్లో భిన్నమైన పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇటీవల కాలంలో టెలివిజన్, సోషల్ మీడియా రంగాలు గణనీయమైన అభివృద్ధి సాధిస్తు ప్రసంగిస్తున్న ఆచార్య డి.వి.ఆర్. మూర్తి న్నాయన్నారు. మేనేజర్లు, కంటెంట్ ప్రొవైడర్లకు అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. అక్షరాస్యత పెరగడం, మారుమూల ప్రాంతాలకు పత్రికలు, మీడియా చేరువవడంతో ఈ రంగం మరింత విస్త రిస్తోందన్నారు. వాణిజ్య, వ్యాపార రంగాల్లో మేధోహక్కులు పరిరక్షణ అంశాలపై ఏయూ ఐపీ ఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం ప్రసంగించారు. కార్యక్రమంలో హెచ్ఐ ర్ సీ సంచాలకులు ఆచార్య ఎన్.ఎ.డి.పాల్ తదిత రులు పాల్గొన్నారు.

## బయో కెమికా ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ




ఏయూ న్యూస్, నవంబర్ : ఏయూ బయో కెమిస్ట్రీ విభాగం ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలకు సంబంధించిన బయోకెమికా-2కే21 ఫెస్ట్ పోస్టర్ను సోమవారం ఏయూలో వీసీ పీవీజీడీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. త్వరలో జరిగే ఫెస్ట్లో పాల్గొనాలని వర్సిటీ లైఫ్ సైన్స్ విద్యార్థులు వీసీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విభాగం ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌరవ ఆచార్యునిగా వాసుదవరావు



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగం గౌరవ ఆచార్యునిగా బి.ఎస్.వాసుదేవరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను మంగళ వారం ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో విద్యా విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆచార్య వాసుదేవరావును వీసీ అభినందించారు. విభాగంలో బోధన, పరిశోధ నల్లో చురుకైన భూమిక పోషించాలని సూచించారు. గతంలో ఆచార్య వాసుదేవరావు యూజీసీ ఎమిరి టస్ ప్రొఫెసర్గా సేవలు అందించారు.

## రేణుకకు ఆంధ్రా యూనివర్సిటీ డాక్టరేట్



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాల యం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థి కె. రేణుకకు ఆంధ్రవిశ్వవిద్యాలయం పిహెచ్ వచ్చింది. ఆచార్య పి. రాజేష్ కుమార్ పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధన చేశారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పిహెచి ఉత్తర్వులు అందించి అభినందించారు.

## ఏయూలో విభాగాల తనిఖీ

ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని పలు విభాగాలను రెక్టార్ ఆచార్య కె.స మత బుధవారం ఉదయం తనిఖీ చేశారు. ఆర్ట్స్, సైన్స్ కళాశాల పరిధిలోని పలు విభా గాలను పరిశీలించారు. విద్యార్థులకు తరగతులు జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. విభా గాల్లో సిబ్బంది, విద్యార్థుల హాజరు చూశారు. సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావాలని, ఆచార్యులు తరగతులు పక్కాగా జరపాలని సూచించారు.



## క్రీడా విభాగంలో అశోక్కు డాక్టరేట్



ఏయూ న్యూస్ నవంబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా విభాగ పరిశోధక విద్యార్థి కడిమిశెట్టి అశోక్కు డాక్ట రేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఎ. పల్లవి పర్యవేక్షణలో జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభిం చింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను అశోక్ మంగ ళవారం స్వీకరించారు.

## వర్సిటీ పరిశోధకులకు డాక్టరేట్



ఏయూ న్యూస్, నవంబర్ : ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి.ప్రసాద రెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్ సంయుక్త పర్య వేక్షణలో జరిపిన పరి శోధనలకు ఇద్దరికి డాక్టరేట్ లభిం చింది. కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ విభాగం నుంచి అమరేంద్ర రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగం నుంచి పులి శ్రీకాంత్కు డాక్టరేట్ లభించింది. వీరికి ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి. ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో డాక్ట రేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదిత రులు పాల్గొన్నారు.

## సౌభాగ్యమ్మకు ఆంధ్రా యూనివర్సిటీ పీహెచ్డీ




ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వ విద్యాలయం కళాశాల ఆఫ్ లా డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ లా కళాశాల లో పరిశోధన చేసిన కె. ఎస్. సౌబాగ్యమ్మకు ఏయూ పిహెచ్ వచ్చింది. ఈసందర్భం గా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి ఆమెకు పిహెచ్ ప్రొసీడింగ్ ఇచ్చి అభినందనలు తెలిపారు. ఆచార్య విజయలక్ష్మి పర్యవేక్షణలో విజయ వంతం గా పరిశోధన చేశారు. పరిశోధ కులు, ఆచార్యులు అభినంధనలు తెలిపారు.

# సాంకేతికతతో మెరుగైన బోధన

ఏయూ నవంబర్ :విద్యార్థుల ఆకాంక్షలు సాకారం చేసే బాధ్యత ఆచార్యులపై ఉంటుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ అన్నారు. ఏయూ హెచ్ఐర్డీసీ కేంద్రంలో నిర్వహిస్తున్న కామర్స్ మేనే జ్మెంట్ అధ్యాపకుల పునశ్చరణ తరగతుల ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ సవా ళ్లను ఎదుర్కొనే విధంగా యువతను సిద్ధం చేయాలని సూచించారు. సాంకేతికతతో మెరుగైన బోధన అందిచాలన్నారు. అంతర్జాల ఆధారిత బోధ నను ప్రతీ అధ్యాప కుడు అలవాటు చేసుకోవాలని సూచించారు.




ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య క్రిష్ణమోహన్



అధ్యాపకులు మను గడ సాగించాలం టీ నిరంతరం తమను తాము మరింత మెరుగు పరచుకోవాలని సూచించారు. హెచ్ర్డీసీ కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్ఏడీ పాల్ మాట్లాడుతూ ఆన్లైన్, ఆఫ్లైన్ను మిళితం చేస్తూ తరగతులు నిర్వహించామన్నారు. రెండు వారాల శిక్షణలో నిపుణులు తర్ఫీదుతో అధ్యాపకులు విభిన్న అంశాలు తెలుసు. కున్నారని, వాటిని విద్యార్థులకు చేరువ చేస్తార. న్నారు. అనంతరం శిక్షణ పూర్తిచేసిన వారికి యోగ్యతాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో శిక్షణ సమన్వయకర్త ఆచార్య నరసింహారావు తదిత రులు పాల్గొన్నారు.







# వర్సిటీ హాస్టళ్లకు కొత్త రూపు

**రూ.30లక్షలతో మరమ్మతులు**

**పనుల ప్రగతిని పరిశీలించిన ప్రిన్సిపాల్**

ఏయూ న్యూస్ నవంబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల విద్యార్థుల వసతి గృహాలు మమత, సమత కొత్త రూపును సంతరించుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నారు నేడు పథకం స్ఫూర్తితో వీటికి కొత్త రూపును తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధిం చిన పనులు ప్రారంభమయ్యాయి. పనుల ప్రగతని న్యాయ – కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. సుమిత్ర, పూర్వ ప్రిన్సి పాల్ ఆచార్య డి. సూర్య ప్రకాశరావు మంగళవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల ప్రగతిని పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. విద్యా ర్థులు వర్సిటీకి వచ్చే సమయానికి హాస్టల్స్ సిద్ధం కావాలని, పనులు వేగవంతం చేయాలని సూచించారు. నాణ్యతలో రాజీ పడవద్దని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.


**చురుగ్గా పనులు:**

విద్యార్థుల హాస్టల్స్ గదుల్లో అవసరమైన మరమ్మత్తులు ఇప్పటికే పూర్తిచేశారు. ఆరు టాయ్లెట్స్, 60 గదులు, కిచెన్, డైనింగ్ హాలుతోపాటు గదుల మరమ్మతులు, పెయింటింగ్ వర్కుకు సుమారు రూ.30 లక్షలతో ప్రతిపాదనలు పంపిం చగా వీసీ ప్రసాదరెడ్డి సత్వరమే ఆమోదించారు. ఆ నిధు లతో ప్రస్తుతం టాయిలెట్స్ మార్పు చేసే పనిలో ఉన్నారు. పాత వాటిని పూర్తిగా తొలగించి, కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. కమోడ్ లు, వాష్ బేసిన్లు, పీవీసీ డోర్లు ఏర్పాటు చేస్తున్నారు. టైల్స్ వేసి సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం వీటికి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఇంజినీరింగ్ అధికారులు సైతం నిరంతరం పనుల ప్రగతిని పరిశీలిస్తున్నారు. విద్యార్థుల మెస్, వంట శాలలను ప్రిన్సిపాల్ పరిశీలించారు. వీటిలో సైతం అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

**సత్వరమే అనుమతులు మంజూరు :**

ఇటీవల వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి అధ్యక్ష తన హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపాల్స్ సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో వీసీ స్వయంగా హాస్టల్స్ పరిస్థితిని ప్రస్తావించారు. అవసరమైన మరమ్మత్తులు చేయిస్తామని, దీనికి సంబంధించిన నివేదిక అందజేయాలని ఆదేశించారు. చీఫ్ వార్డెన్, విద్యార్థి వ్యవహారాల డీన్లతో మాట్లాడి హాస్ట లో చేపట్టాల్సిన మరమ్మత్తులు, మార్పులపై నివేదిక అం దించాలని చెప్పారు. ఈ క్రమంలో నివేదిక అందించిన వెం టనే రూ.30 లక్షలతో పనులు ప్రారంభించడానికి అవసర మైన అనుమతులు సత్వరమే మంజూరు చేశారు. దీంతో శరవేగంగా పనులు సాగుతున్నాయి. లాసెట్ ప్రవేశాలు పూర్తి చేసుకుని విద్యార్థులు వచ్చే సమయానికి సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థులకు అందుబాటులో ఉంచనున్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సమత, మమత హాస్టల్స్లో 60 గదులు అందుబాటులో ఉన్నాయి. వీటిని పెంచేందుకు అదనపు బదులు నిర్మించడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# సుస్థిర విధానాలతో మడ అడవులను సంరక్షించుకోవాలి




ఏయూన్యూస్, నవంబర్: సుస్థిర విధానాలతో మడ అడవులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య విపిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. ఏయూ జువాలజీ విభాగంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వెబీనార్ పర్యావరణ పరిరక్షణంలో తీరు ప్రాంత మడ అడవులు ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ పరిశోధకులు, ఆచార్యులు ముందుండి వీటి రక్షణకు అవసరమైన విధానాలను సూచించాల్సిన అవసరం "ఉందన్నారు. మానవ పర్యావరణ వ్యవస్థలను పరిరక్షించడంలో మడ అడవులు ముఖ్య భూమిక పోషించడం జరుగుతోందన్నారు. ఏయూ పరిశోధకులు ఉత్సుకతతో పనిచేయాలన్నారు. ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే దిశగా విద్యార్థులను .తీర్చిదిద్దాలని సూచించారు. మైక్రోలెవెల్ సర్టిఫికెట్ కోర్సులను అందించే దిశగా "ఆలోచన ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత విద్యపై విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. విద్యార్థులకు చివరి సెమిస్టర్ లో ప్రాజెక్టు వర్కు నిర్వహించే విధంగా "ప్రోత్సహించడం అవసరమన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత మాట్లాడుతూ తీర ప్రాంత క్రమక్షయాన్ని నివారించడానికి తీరాన్ని రక్షించడానికి మడ అడవులు వారధిగా నిలుస్తాయన్నారు. కాకినాడలోని కోరింగ మడ అడవులు ఎంతో ప్రత్యేకమన్నారు. మనుషుల కారణంగా మడ అడవుల విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు. విశాఖలో మడ అడవులు విదేశీ పక్షులకు విడిదిగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ఆచార్య యు. షమీమ్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, మలేషియా, శ్రీలంక దేశాలకు చెందిన నిపుణులు తదితరులు ప్రసంగించారు. ముగింపు సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ ప్రసంగించారు.

# విద్యతో సమాజ అభ్యున్నతి :ఆచార్య ఎం.ఎస్.ఆర్.శర్మ




ఏయూన్యూస్, నవంబర్ : విద్యతో సమాజ అభ్యున్నతి ముడిపడి ఉంటుందని ఐఏఎస్ఈ (రాజమండ్రి) విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ఎస్.ఆర్.శర్మ అన్నారు. ఏయూలో ఐఏఎస్ఈ, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్స్ కౌన్సిల్, విద్యా విభాగం సం యుక్తంగా గురువారం నిర్వహించిన జాతీయ విద్యా దినో త్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడం, బాలికా విద్యను ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. యువతను విలువైన మానవ వనరులుగా మలచుకుంటూ దేశానికి ఉపయుక్తంగా నిలపాలని సూచించారు. యువ తను తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ భారత దేశ విద్యా వ్యవస్థకు అవసరమైన బలమైన పునాదు లను దార్శనికతతో మౌలానా అబుల్ కలాం అజాద్ ఏర్పాటు చేశారన్నారు. విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షా రోన్ రాజు మాట్లాడుతూ జాతీయ సమైక్యత, దేశభక్తి కలి గిన నాయకుడిగా అజాద్ నిలుస్తారన్నారు. ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ నూతన విద్యా విధానం రూపకల్పన, దేశ ఆర్థిక అభివృద్ధికి విద్యా రంగం దోహదపడుతున్న విధానా లను వివరించారు. అనంతరం ఐఏఎస్ఈ పీజీ బీవోఎస్ చైర్మన్ డాక్టర్ నాగరాజ కుమారి, ఏయూ ఇంక్యుబేషన్ సెం టర్ సీఈవో రవి ఈశ్వరపు తదితరులు ప్రసంగించారు.

**బీబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు**

# దరఖాస్తులు ఆహ్వానం

ఏయూ న్యూస్, నవంబర్ :ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేష నల్ బిజినెస్(ఏయూ సిబ్)లో బీబీఏ, ఎం బీఏ సమీకృత కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఐఐఎం విశాఖపట్నంలో సంయుక్తంగా నిర్వహి స్తున్న కోర్సులో 30 సీట్లకు ప్రవేశాలు కల్పి స్తామని ప్రవేశాల సంచాలకుడు ఓ ప్రకట నలో తెలిపారు. ఇంటర్ విద్యార్హత కలిగిన వారు అర్హులు. నూతనంగా ప్రారంభిస్తున్న బీబీఏ లాజిస్టిక్స్ కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పిస్తామన్నారు. మూడేళ్ల కాల వ్యవ ధితో ఈ కోర్సు నిర్వహిస్తామన్నారు. ఆఖరి ఏడాదిలో విద్యార్థికి నెలకు రూ.9 వేల స్టైఫండ్ను లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్ అందజేస్తుందని పేర్కొన్నారు. కోర్సు వార్షిక ఫీజు రూ.85 వేలు. ౖ లాజిస్టిక్స్ సప్లై చెయిన్ మేనేజ్మెంట్లో ఎంబీఏ కోర్సును నిర్వహిస్తామన్నారు. ఆన్లైన్ విధానంలో సాయంత్రం 6 నుం చి 9 గంటల వరకు తరగతులు జరు గుతాయన్నారు. రక్షణ రంగాల ఉద్యోగు లకు మొదటి ప్రాధాన్యం ఉంటుంది. డిగ్రీ విద్యార్హత కలిగిన వారు ఈ కోర్సులో చేర వచ్చునన్నారు. కోర్సు ఫీజు రూ.60 వేలు. పూర్తి వివరాలు శివాజీపాలెంలోని ఏయూ సి కార్యాలయాన్ని సంప్రదిం చాలని సూచించారు.

# అనుబంధ ఆచార్యునిగా నారాయణరావు




ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అనుబంధ ప్రొఫెసర్గా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆచా ర్యుడు డాక్టర్ ఎస్.నారాయణ రావు నియమితుల య్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి నుంచి సోమవారం ఆయన ఉత్తర్వులు స్వీకరిం చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమో హన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలి




## ఆచార్యుల సదస్సులో వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, నవంబర్: విశ్వవిద్యాలయానికి మరింత విలువ జోడించే విధంగా ఆచార్య లు పనిచేయాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి సూచించారు. ఎయిడెడ్ కళాశా లల నుంచి ఏయూకు నూతనంగా విచ్చేసిన ఆచార్యులతో సెనేట్ మందిరంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మార్కులు, ఉపాధి కోసమే కాకుండా ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఆంధ్రా యూని తెలిపారు. వర్సిటీకి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉన్నాయని, వాటిని సాకారం చేసే దిశగా సమిష్టిగా పనిచేయాలని కోరారు. నూతన జ్ఞానా న్ని సృష్టించడం, విద్యార్థులకు దానిని చేరువ చేయడం ఎం తో అవసరమన్నారు. వర్సిటీపై ఆర్థిక భారం లేకుండా ఆచార్యులను ఏయూకు అందించడానికి అనుమతిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**నూతన ఆవిష్కరణలు జరపాలి:**

మార్పు తథ్యమని, దాన్ని స్వాగతిస్తూ, స్వీకరించే ఆలోచన తో ఆచార్యులు ముందుకు సాగాలని వీసీ ప్రసాదరెడ్డి సూచిం చారు. రానున్న దశాబ్దం సమాజ గతిని మార్చే ఆవిష్కరణ లకు వేదికగా నిలుస్తుందని, అందు లో మీరంతా భాగం కావాలని సూచించారు. అవసరమైతే నూతన కోర్సులు ప్రారంభించాలని, సిలబస్ లో సైతం మార్పులు చేయడానికి తగిన సూచనలు అందించాలని కోరారు. విశ్వవిద్యాలయం లో చేరినప్పటి నుంచి పూర్తి సామర్థ్యాలు, మేధస్సును నూతన ఆవిష్కరణలు జరపడా నికి వెచ్చించాలని తెలిపారు. పేటెంట్లు సాధించడానికి వర్సిటీపరంగా పూర్తి సహకారం అందిస్తామన్నారు. విధుల్లో చేరిన ఆచార్యులకు విభాగాల్లో గదులు కేటాయించాలని సంబంధిత విభాగాధిపతులకు తెలి పారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ నాకు సమాయత్తమవుతున్న సమయం లో ఈ నిర్ణయం ఎంతో మంచిదన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, ఎస్.సుమిత్ర, వై.రాజేంద్ర ప్రసాద్, పి.రాజేంద్ర కర్మార్కర్, కె.విశ్వేశ్వ రరావు, డీన్లు కె.రమా సుధ, టి. షారోన్ రాజు, ఎన్ఏడీ పాల్, కె. బసవయ్య, ఐపీఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హను మంతు పురుషోత్తం, సీఎస్వో మహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.



# సమాచార సేకరణ సాధనంగా ఇంటర్నెట్



ఏయూ న్యూస్, డిసెంబర్ : సమాచార సేకరణకు సాధనంగా ఇం టర్నెట్ను మార్చుకోవాలని ఇన్ఫర్మేటిక్స్ పబ్లిషింగ్ లిమిటెడ్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ బి. ఎస్. రవిశంకర్ సూచించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో 'జే గేట్ యాజ్ ఏ సెర్చ్ డిస్కవరీ టూల్ ఇన్ ఏక్ససింగ్ స్కాలర్ల జర్నల్స్ లిటరేచర్ అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భం రవిశంకర్ మాట్లాడుతూ అవసరం లేని సమాచారాన్ని వేరుచేస్తూ మనకు అవసరమైన సమాచారాన్ని పొందడం, జర్నల్స్, థీసిస్ ను పొందడం, మై గేట్ లాగిన్ క్రియేట్ చేయడం, పరిశోధన పత్రాలను ఆన్లైన్లో భద్రపరచడం, శాలను తెలియజేశారు. అనంతరం రవిశంకర్ను ఏయూ తదితర అంశాలను వివరించారు. ఇంటర్నెట్ సహాయంతో వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి అభినందించారు. తన పరిశోధనలకు ఉపయుక్త మైన సమాచారాన్ని పొందే విధా కార్యాలయంలో జ్ఞాపిక బహూకరించి సత్కరించారు. నాలను తెలియజేశారు. ఇండెక్స్ లెవెల్, భవిష్యత్లో ప్రచు ఏయూ ఆచార్యులు, పరిశోధకులకు ఉపయుక్తంగా శిక్షణ రితమయ్యే పరిశోధన పత్రాలను ముందుగానే చదవడం, తరగతులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో నాణ్యమైన పరిశోధన పత్రాలను గుర్తించడం వంటి అం గ్రంథాలయాధికారి ఆచార్య పి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డిఫెన్స్ టెక్నాలజీలో ఎమ్మెస్సీ కోర్సు



ఏయూ న్యూస్, నవంబరు: ఆంధ్ర విశ్వవిద్యాలయంతో సంయుక్తంగా డిఫెన్స్ టెక్నాలజీలో ఎమ్మెస్సీ కోర్సును నిర్వహించాలని ఎన్ఎస్ఓఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివా సరావు ప్రతిపాదించారు. గురువారం ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డితో ఆయన కార్యాలయంలో శ్రీనివాసరావు సమావేశమ య్యారు. ఈ సందర్భంగా సంయుక్తంగా పీహెచ్డీ ప్రోగ్రామ్ ని ర్వహించా లని, ఏయూ విద్యార్థులకు ఇంటర్, ష్ప అందించే అంశాలపై చర్చించారు. ఈ అంశంపై త్వరలో ఏయూతో అవగాహన ఒప్పంద కుదుర్చుకోవాలని వీసీ ఆహ్వానించగా ఎన్ఎసీఎల్ డైరెక్టర్ అందుకు అంగీకరించారు. ఏయూలో ఇంజనీరింగ్, ఫిజిక్స్ విభాగాల పరిశోధక విద్యార్థులకు ఎన్ ఎస్టిఎల్ ప్రయోగం శాలల్లో పనిచేసే అవకాశం కల్పిస్తామని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇంజనీ రింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు సైతం స్వల్పకాలిక ఇంటర్న్ షిప్ల అందించే దిశగా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాసరావును వీసీ సత్కరించారు.

# ఏయూతో బలమైన భాగస్వామ్యం

## అవంతి ఫీడ్స్ ఎండీ ఇంద్రకుమార్



ఏయూన్యూస్, నవంబర్: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో తాము బలమైన భాగస్వామ్యాన్ని కొనసాగిస్తామని అవంతి ఫీడ్స్ ఎండీ అల్లూరి ఇంద్రకుమార్ అన్నారు. ఆయన సోమవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఏయూలో అవంతి సెంటర్ ఆఫ్ ఎక్సలె న్సు నెలకొల్పాలని ఆహ్వానించారు. అత్యధిక డిమాండ్ కలి గిన మెరైన్ సంబంధిత బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులను రానున్న విద్యా సంవత్సరం నుంచి ఈ కేంద్రం నుంచి నిర్వ హించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏయూలో అవంతి చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేసి పరిశ్రమల అవసరాలకు అనుగు ణంగా పరిశోధనలు జరపాలని సూచించారు. ఆక్వా రం గానికి ఎదురవుతున్న విభిన్న సమస్యలకు పరిష్కారాలను చూపే దిశగా ఈ పరిశోధనలు సాగాలన్నారు. మెరైన్ మైక్రో బయాలజీపై పరిశోధనలు జరిపే కేంద్రంగా దీనికి నిలు పుతామని చెప్పారు. ఇంద్రకుమార్ మాట్లాడుతూ సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ఇప్పటికే ఏయూలో రూ. 9.5 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన ఏయూ అవంతి స్కిల్ సెంటర్ పూర్తిస్థాయిలో సత్ఫలితాలు అందిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. సైన్స్ కళాశాల విద్యార్థినులకు ఉపయుక్తంగా నూతన హాస్టల్ భవన సముదాయాన్ని నిర్మిం చి అందిస్తామన్నారు. ఈ సందర్భంగా అల్లూరి ఇంద్ర కుమార్ను వర్సిటీ తరపున సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎంఎస్ఆర్ విభాగాధిపతి ఆచార్య జానకీరామ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూతో భాగస్వామ్యానికి

# కోరమండల్ ఆసక్తి

ఏయూ న్యూస్, నవంబర్: విశ్వవిద్యాలయంతో విభిన్న అంశాల్లో సంయు క్తంగా పనిచేసే దిశగా కోరమండల్ సంస్థ అవ గాహన ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించింది. ఈ దిశగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. డి. ప్రసాదరెడ్డితో ఆయన కార్యాలయంలో కోరమాం డల్ డి.జి.ఎం(హెచ్.ఆర్) ఆర్. శ్రీనివాసరావు శుక్రవారం సమావేశమయ్యారు. వర్సిటీలోని పలు విభాగాలతో కలసి పనిచేయాలని ఆసక్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, కోరమండల్ సంస్థ సీనియర్ మేనేజర్ హెచ్. ఆర్. విశ్వేశ్వరరావు, శర్మ తదితరులు పాల్గొన్నారు.




# గిల్లీ హాన్ కు డాక్టరేట్

ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధక విద్యార్థిని బి.ఎం. గిల్లీ హాన్ గంటాకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఆచార్య జి.యోహాన్ బాబు పర్యవేక్షణలో 'ఆదూరి వెంకట సీతారామమూర్తి కథలు – పరిశీలన' అం శంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. డి.ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను శని వారం స్వీకరించారు. గిల్లీ హాన్ను తెలుగు విభా గాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, ఆచార్య ఎన్. విజయ్ మోహన్ తదితరులు అభినందించారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422